క్లుప్తంగా

'యరగర్ల'కు అభినందనలు



అభినందిస్తున్న సైదాబాబు, రవి

ఖమ్మంవ్యవసాయం: రాష్ట్ర మార్కెట్ చైర్మన్ల ఫోరం డైరెక్టర్‌గా ఎన్నికైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంత రావును శుక్రవారం పలువురు అభినందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్లు, సైదాబాబు, మిద్దె రవి, అనంగుల పాపారావు, దావా ముత్యాలరావు, ఈరుమల్ల మధు, గుండు రమేష్ తదితరులు శాలువాలు కప్పి, పూల మొక్కలను అందించి అభినందించారు.

పరుగు పందెంలో 'మమత' విద్యార్థి ప్రతిభ



ప్రణయ్‌రెడ్డిని అభినందిస్తున్న నరేన్

ఖమ్మంఅర్బన్: పాండిచ్చేరిలోని జిప్‌మర్ ఆధ్వర్యాన నిర్వహించిన ఇటీవల నిర్వహించిన పోటీల్లో మమత మెడికల్ కాలేజీ విద్యార్థి చెటిల్లి ప్రణయ్‌రెడ్డి పతకాలు సాధించాడు. ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న ఆయన వివిధ విభాగాల్లో స్వర్ణ, రజత పతకాలు సాధించాడు. ఈ మేరకు ప్రణయ్‌ను మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నరేన్, సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, వ్యవస్థాపకులు పువ్వాడ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అనురాధ, పీడీలు జి.శివ రామకృష్ణ, పి.ప్రదీప్ అభినందించారు.

పువ్వాడ కుటుంబానికి పరామర్శ



నాగేశ్వరరావుతో మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మంవైరారోడ్: ఖమ్మంలోని మమతా విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తండ్రి బొందలపాటి కృష్ణయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం పరామర్శించారు. అలాగే, సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు దంపతుల ఆరోగ్య వివరాలు ఆరాతీశారు.ఈ కార్యక్రమంలో మమతా విద్యాసంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్‌చౌదరి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు వల్లభనేని రామారావు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఘాటి
వినోద	కొత్తలోక,
	మహావతార్ నర్సింహా
సాయిరాం	మదరాసి
ఆదిత్య	ద కంజూరింగ్: లాస్ట్‌రైట్స్
శ్రీనివాస	లిటిల్ హార్ట్స్, వార్ 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	4
వంకాయ	38		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	50		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	50	తోటకూర	4
దొండ	40		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	56		20
గోరుచిక్కుడు	46	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		40
చామగడ్డ	28	పుదీన	1
క్యారెట్	40		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

గంగమ్మ చెంతకు చేర్చేందుకు..

నేటి గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి సర్వంసిద్ధం

- గాంధీచౌక్‌లో స్వాగతం, వీడ్కోలు బహిరంగ సభ
- కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్ మున్నేరులో ప్రత్యేక ఘాట్లు
- ఏర్పాట్లలో అధికారుల నిమగ్నం



కాల్వొడ్డులో ఏర్పాట్లు..



ఖమ్మంగాంధీచౌక్: గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన భక్తులు శనివారం గణనాథుల శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలకు సర్వం సిద్ధమయ్యారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నిమజ్జనం సందర్భంగా జరిగే ఊరేగింపుల్లో అపశృతులు, అల్లర్లు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టింది. ఇప్పటికే పోలీస్ శాఖ ఉత్సవ కమిటీలకు ప్రాంతాల వారీగా దిశా నిర్దేశం చేసి ఎక్కడికక్కడ అధికారులకు బాధ్యతలను కూడా అప్పగించింది. నగరంలో 1,000 నుంచి 1,200 వరకు విగ్రహాలు నిమజ్జనం చేయాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేసి మండపాల నుంచి రూట్‌మ్యాప్‌లను ఏర్పాటు చేశారు.

పర్యవేక్షణకు వార్ రూం..

కాల్వొడ్డు వద్ద పోలీస్ యంత్రాంగం వార్ రూంను ఏర్పాటు చేస్తుంది. గణేష్ శోభయాత్రలు, నిమజ్జనం తదితర కార్యక్రమాలను ఈ వార్ రూం నుంచి పోలీస్ శాఖ పర్యవేక్షించనుంది. సీపీ సునీల్ దత్ పర్యవేక్షణలో ఈ వార్‌రూం నిర్వహణ చర్యలు చేపడుతున్నారు.

'స్తంభాద్రి' ఆధ్వర్యంలో ఏర్పాట్లు..

నగరం నలుమూలల నుంచి తరలివచ్చే గణనాథులకు గాంధీచౌక్‌లో స్వాగతం పలికే విధంగా స్తంభాద్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 3:30 గంటలకు గాంధీచౌక్ సెంటర్‌లో సార్వజనిక గణేష్ నిమజ్జన వీడ్కోలు బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు సెంటర్‌లో లారీ ట్రక్కును వేదికగా మార్చి అలంకరించారు.

నిబంధనల నడుమ వీడ్కోలు..



గణనాథుడి నిమజ్జన వేడుకలు నిబంధనల నడుమ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ శాఖలు నిర్దేశించిన విధంగా శోభయాత్రలు నిర్వహించి, గాంధీచౌక్‌లో నిర్వహించే వీడ్కోలు కార్యక్రమం గుండా కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన ఘాట్‌ల వద్ద నిమజ్జనం నిర్వహించాల్సి ఉంటుంది. భక్తులు ఆనందంగా, వైభవంగా గణనాథునికి వీడ్కోలు పలకాలి.

– వినోద్ లాహోటి, స్తంభాద్రి కమిటీ, అధ్యక్షులు



సిద్ధమవుతున్న వేదిక

వచ్చేందుకు ఒక మార్గం.. వెళ్లేందుకు మరొకటి..

నగరంలోని నలుమూలల నుంచి వచ్చే విగ్రహాలను త్రీటౌన్‌లోని కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్ మున్నేరులలో నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ రెండు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాహనాలు వచ్చేందుకు ఒక మార్గం, వెళ్లేందుకు మరో మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం సూచికలు కూడా ఏర్పాటు చేశారు. కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్ నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం, జనరేటర్లు వంటివి కూడా ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జన వాహనాల వెంట ఇద్దరికి మించి అనుమతి ఉండదు.

కట్టుదిట్టమైన బందోబస్తు..

శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లలో ప్రభుత్వ శాఖలు నిమగ్నమయ్యాయి. ఆయా శాఖల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సిబ్బందిని పోలీస్ శాఖ రంగంలోకి దింపుతోంది. ఊరేగింపులు, శోభాయాత్రలు జరిగే ప్రాంతాల్లో అధికారులతో కూడిన పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

15 క్రెయిన్లు, 300 మంది గజ ఈతగాళ్లు ..

నిమజ్జనానికి 15 క్రెయిన్లు ఏర్పాటు చేయగా కాల్వొడ్డులో 12, ప్రకాష్‌నగర్‌లో 3 ఉంచారు. అదేవిధంగా కాల్వొడ్డు మున్నేరు వద్ద 250 మంది, ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. మున్నేరు నీటి ప్రవాహం సాధారణ స్థాయిలో ఉంది. అయినప్పటికీ నీటిలోకి గజ ఈతగాళ్లు మినహా ఇతరులను అనుమతించకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

అన్నదానాలు, నిమజ్జనాలు..

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో నిర్వహించే పూజల్లో భాగంగా శుక్రవారం వినాయక మండపాల్లో కుంకుమ, లక్ష్మీ పూజలు ఘనంగా జరిగింది. అదేవిధంగా పలు మండపాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమ చేపట్టారు. మరికొన్ని చోట్ల పూజలందుకున్న గణనాథుడి విగ్రహాలను శోభాయాత్ర అనంతరం నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంఅర్బన్: శ్రీనగర్ కాలనీలో..



బంతిపూలతో గణనాథుడికి అలంకరణ



రోటరీ నగర్‌లో పూజలు



ఖమ్మంమయూరిసెంటర్: 46వ డివిజన్‌లో..



ఖమ్మంగాంధీచౌక్: కనకదుర్గ కాలనీలో..



పూజల్లో పాల్గొన్న మేయర్ నీరజ, తదితరులు



కామేపల్లిలో..



కూసుమంచి: గట్టుసింగారంలో శోభాయాత్ర



నేలకొండపల్లి: మంగాపురంలో..



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..

పన్నులు తగ్గించటం పేదలకు వరం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: జీఎస్టీ తగ్గింపు పేదల వరంలాంటిదని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. జీఎస్టీ పన్నుల శాతం తగ్గింపుపై పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని మోదీ అనేక వస్తువులపై పన్నులను తగ్గించారన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నాయకులు భువనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, షర్ఫుద్దీన్, బాజా రామకృష్ణ, కొండా హర్ష, తంగెళ్ల సతీష్, నాగేశ్వరరావు, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి జ్ఞానరత్నం, చక్రపాణి, పిట్టల సూరిబాబు, కంటు లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, శేషగిరి, వీరబాబు, నాగసాయి, భూలక్ష్మి, గోపి, రాధాకృష్ణ, నాగరాజు, క్రాంతి, శ్రీను, కాశయ్య, మురళి, కొండలు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

ఖమ్మంఅర్బన్: ఖమ్మంనగరం 8వ డివిజన్ పరిధిలోని బాలాపేటలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాల బారిన ప్రజలు పడుతున్న నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వీధుల్లో బ్లీచింగ్ పౌడి చల్లడం, డ్రెయినేజీల్లో టైమోపాస్ పిచికారీ చేయడం, నిల్వ నీటిని తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సూపర్‌వైజర్, జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుడి మృతి'

ఖమ్మంమయూరిసెంటర్: ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికుడు మైదం మహేష్ అధికారుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి జి.రామయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మహేష్ గతంలో పంచాయతీ కార్మికుడిగా కొనసాగినప్పుడు మూడు నెలల వేతనం బకాయి ఉందని దాని చెల్లించమని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనీసం పట్టించుకోలేదని ఈ మేరకు తనకు తనకు అప్పులు ఇచ్చిన వారి వేధింపులు, కుటుంబ సభ్యుల అనారోగ్యానికి చికిత్స కోసం డబ్బులు లేకపోవడంతో తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. అతని ఆత్మహత్యకు పురికొలిపిన పరిస్థితులకు కారణమైన సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఉత్సవ కమిటీలకు విరాళం



నగదు అందజేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని శివాయిగూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మూడు గణేష్ ఉత్సవ కమిటీలకు శుక్రవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఒక్కో ఉత్సవ కమిటీకి రూ.ఐదు వేల చొప్పున రూ.15 వేలు విరాళం అందించారు. నగదును రవన్న యూత్ సభ్యులు గణేష్ మండపాల వద్దకు వెళ్లి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు బీసీ సంఘం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదండరాం జన్మదిన వేడుకలు

ఖమ్మం మామిళ్లగూడెం: టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పలువురు కళాకారుల బృందం పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి, తిప్పర్తి రామాచారి, మనోజ్, హరీష్, మధు, గోపి, సాయి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఖమ్మం సహకారనగర్: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో 11 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా చైర్మన్ డా.వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ... గురువును మించిన దైవం లేదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు కన్నా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు కేసాగాని వెంకటేశ్వర్లు, పిల్లి శ్రీనివాసరావు, చిలకబత్తిని కనకయ్య, కామర్తపు గోపాలరావు, ఎండీ. బాబు గడదేసి వెంకటేశ్వర్లు, కొత్త సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి సుధాకర్, తాతా రాఘవయ్య, మంత్రిప్రగడ బాల నాగజ్యోతి, కోట రామబ్రహ్మం తదితరులను సన్మానించారు. డాక్టర్ విజయలక్ష్మి, సాధినేని జనార్దన్ రావు, లక్ష్మయ్య, ఏ. గోవర్ధన్ రావు, శ్రీహరి, వెంకటేశ్వర్లు, అనాసి రాధాకృష్ణ, రాఘవయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, సుధాకర్, పుల్లయ్య పాల్గొన్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం..



ఖమ్మంగాంధీచౌక్: సన్మానిస్తున్న దృశ్యం..

రిటైర్డ్ ఉపాధ్యాయులకు..

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో నివాసం ఉంటున్న పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు కాలనీ వాసులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. రాటకొండ ప్రకాష్‌రావు, మిరియాల సత్తిరెడ్డి, సామినేని వెంకయ్య, ప్రతాపనేని వీరయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనవాసం రవీందర్ రెడ్డి, పాలడుగు పాపారావు, దిరిశాల శ్రీనివాసరావు, రాటకొండ అశోక్, పున్నయ్య చౌదరి, సయ్యద్ షబ్బీర్, జానీ, కిషోర్ బాబు, వెంకట్రావు, రామకృష్ణ, లగడపాటి వెంకటేశ్వరరావు, మహేంద్ర, శ్రీకాంత్, మహేష్ చౌదరి పాల్గొన్నారు.



ఖమ్మం సహకారనగర్: రెజొనెన్స్ శ్రీనివాసనగర్‌లో..



రెజొనెన్స్ శ్రీనగర్‌లో..



టైనీటాట్స్‌లో..



న్యూవిజన్‌లో..



ఎస్‌బీఐటీలో..



మాట్లాడుతున్న శ్రీ చైతన్య డైరెక్టర్ శ్రీవిద్య



బేబిమూన్ పాఠశాలలో సన్మానం..

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు..



స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ సెయింట్ జోసఫ్ హైస్కూల్ శుక్రవారం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. నిత్యం నగరం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు హైస్కూల్‌కు వస్తుంటారు. అందేవిధంగా ఈ రోడ్డు వెంకటగిరి వంతెన నుంచి ప్రకాష్‌నగర్ మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడు క్రాస్ రోడ్, నేషనల్ హైవేకు అనుసంధానంగా ఉండటం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కూడా ఇక్కడే ఉండటంతో ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతో ఈ మార్గంలో ప్రధానంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉండటంతో స్థానికుల అభ్యర్థన, కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్లు భవనాల విభాగం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.